కొనసాగిన డిఎస్‌సి పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉపాధ్యాయ నియామక పరీక్షలు (మెగా డిఎస్‌సి-2025) సోమవారం ఏలూరులో ప్రశాంతంగా సాగాయి. సిఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం జరిగిన పరీక్షకు మొత్తం 200 మందికి 196 మంది హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారు. సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో 180 మందికి 179 మంది హాజరయ్యారు. ఒక్కరు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 380 మందికి 345 మంది హాజరయ్యారు. 35 మంది గైర్హాజరయ్యారు. ఇందులో సిద్ధార్థ క్వెస్ట్‌లో 180 మందికి 159 మంది హాజరవ్వగా 21 మంది గైర్హాజరయ్యారు. సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 200 మందికి 186 మంది హాజరవ్వగా 14 మంది గైర్హాజరయ్యారు.

పంచాయతీలకు.. మళ్లీ మొండిచెయ్యి..!

వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకుండా ఇబ్బందులు

కేంద్రం నుంచి నిధులు విడుదలైనా రాష్ట్రం ఇవ్వని దుస్థితి

ఏలూరు జిల్లాలో 531, పశ్చిమలో 409 పంచాయతీలు ఇబ్బందుల్లోనే

రెండు జిల్లాలకు దాదాపు రూ.140 కోట్లు వరకూ పెండింగ్

గ్రామస్వరాజ్యం అంటే ఇదేనా అంటూ తీవ్ర విమర్శలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నాయకులు ఉపన్యాసాలు ఇస్తారు. వైసిపి ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు మళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేసిందని గతంలో కూటమి నేతలు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లాలో 531, పశ్చిమగోదావరి జిల్లాలో 409 పంచాయతీలు ఉన్నాయి. గత ప్రభుత్వం పంచాయతీలకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధులను సకాలంలో ఇవ్వకపోవడం, నిధులను విద్యుత్ బిల్లులకు మళ్లించడం వంటివి చేసింది. దీంతో నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. తాగునీటి ట్యాంకుల్లో ఇసుక మార్చలేని స్థితికి పంచాయతీలు చేరాయి. దీంతో వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. తాము అధికారంలోకి వస్తే పంచాయతీలకు సకాలంలో నిధులు విడుదల చేసి అభివృద్ధి బాట పట్టిస్తామని గడిచిన ఎన్నికల్లో కూటమి నేతలు తెగ ఉపన్యాసాలు ఇచ్చారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన కేంద్రం నుంచి ప్రతియేటా ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. ఈ సొమ్ములు ఒకోసారి ఏడాదికి నాలుగు విడతలుగా, లేక రెండు విడతలుగా విడుదల చేయడం జరుగుతోంది. ఆర్థిక సంఘం నిధులు ముందుగా రాష్ట్ర ప్రభుత్వానికి చేరతాయి. అక్కడి నుంచి పంచాయతీ ఖాతాల్లోకి జమవుతాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 2024-25 ఆర్థిక సంఘం నిధులను తొలివిడతగా 2024 నవంబర్‌లో విడుదల చేసింది. ఏలూరు జిల్లాలో 531 పంచాయతీలకు రూ.113 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.24.41 కోట్లు వరకూ విడుదలయ్యాయి. దీంతో పంచాయతీ సర్పంచులు, అధికారులు ఎంతగానో సంతోషించారు. 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులను సైతం కేంద్రం చాలా రోజుల క్రితమే విడుదల చేసినట్లు పంచాయతీ సర్పంచులు, అధికారులు చెబుతున్నారు. ఆ నిధులను పంచాయతీలకు జమ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తనవద్దే ఉంచేసుకుంది. దీంతో గ్రామాల్లో పనులకు నిధుల కొరత ఏర్పడింది. ఇప్పటికే అప్పులు తెచ్చి పంచాయతీల్లో పనులు చేయించిన సర్పంచులు ఇక సొమ్ములు వెచ్చించలేని దుస్థితి నెలకొంది. దీంతో ఆర్థిక సంఘం నిధుల కోసం పంచాయతీల పాలకులు కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్‌శాఖ నిర్వహిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి పవన్‌కల్యాణ్ నిత్యం మాట్లాడుతుంటారు. గ్రామాల అభివృద్ధే నిజమైన అభివృద్ధి అంటూ నాయకులు చెబుతారు. మరి ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోతే గ్రామాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతాయో పాలకులు చెప్పాల్సి ఉంది.

నిధులు లేక.. పనులు ముందుకు సాగక

ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో గ్రామాల్లో పనులు ముందుకు సాగడం లేదు. ఆర్థిక సంఘం నిధులను టైడ్ ఇన్‌స్టాల్‌మెంట్, బేసిక్ ఇన్‌స్టాల్‌మెంట్ అంటూ రెండు పద్ధతుల్లో జమ చేస్తారు. గ్రామంలోని జనాభా ప్రాతిపదికన ఈ నిధులు వస్తుంటాయి. పంచాయతీల్లో కొన్ని నిర్ణీత పనులకు 50 శాతం నిధులను, మిగిలిన నిధులు ఇతర పనులకు వినియోగిస్తుంటారు. సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి ట్యాంకుల్లోని ఫిల్టర్ బెడ్‌లో ఇసుక మార్పిడికి ఇలా అనేక పనులకు నిధులు ఖర్చు పెడుతుంటారు. గత ప్రభుత్వంలో నిధులు రాక సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సొంత సొమ్ముతో పంచాయతీల్లో పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ పరిధిలో నిత్యం ఏదోక ఖర్చు ఉంటుంది. ఆ పనులకు ముందుగా ఖర్చు చేసి బిల్లులు పెట్టి తర్వాత నిధులు తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ సర్పంచులు ఖర్చు పెడుతున్నా.. బిల్లులు తీసుకునేందుకు నిధులు ఉండటం లేదు. దీంతో చాలామంది పంచాయతీ పాలకులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి పంచాయతీల్లో నిధుల కొరత మరిన్ని ఇబ్బందులు సృష్టిస్తోంది. వెంటనే ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని సర్పంచులు కోరుతున్నారు.

ఇవేం బదిలీలు..!

ముగిసిన బదిలీల గడువు

ఎంఎల్‌ఎ సిఫార్సు లేఖ ఇస్తేనే కోరుకున్న స్థానం

పంచాయతీ సెక్రటరీలకు సైతం ఎంఎల్‌ఎల లేఖలు

సీనియార్టీతోపాటు ఇతర అంశాలన్నీ బుట్టదాఖలు

ఆఖరి రోజు రాత్రికి పూర్తికాని ప్రక్రియ

పంచాయతీశాఖలో 320 మంది అధికారుల బదిలీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చూసి అంతా విస్తుపోతున్నారు. ఇవేం బదిలీలని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంఎల్‌ఎల సిఫార్సు లేఖ ఉంటేనే కోరుకున్న చోటకు బదిలీ ఆర్డర్ ఇవ్వడం, లేకపోతే పట్టించుకోని పరిస్థితి. పంచాయతీ కార్యదర్శుల బదిలీలకు సైతం ఎంఎల్‌ఎ సిఫార్సుల లేఖలు తప్పనిసరిగా ఉండటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. మే 15న ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. జూన్ రెండో తేదీ వరకూ గడువు ఇచ్చినప్పటికీ తర్వాత తొమ్మిదో తేదీకి పొడిగించింది. రెవెన్యూ శాఖలో బదిలీల ప్రక్రియ అనుకున్న గడువుకు ముందుగా పూర్తి చేసినప్పటికీ, పంచాయతీ, జెడ్‌పి వంటి ముఖ్యమైన ఇతర శాఖల్లో మాత్రం ఆఖరిరోజు తొమ్మిదో తేదీ సోమవారం రాత్రి వరకూ బదిలీల జాబితాలు విడుదల చేయని పరిస్థితి ఉంది. దీనికి ప్రధానకారణం ఎంఎల్‌ఎల జోక్యం ఎక్కువగా ఉండటమేనని తెలుస్తోంది. ఎంఎల్‌ఎల సిఫార్సు లేఖలు సోమవారం రాత్రి వరకూ వస్తూనే ఉండటంతో అధికారులు బదిలీల ప్రక్రియను సకాలంలో ముగించలేని పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. ఒకే స్థానానికి సంబంధించి ఇద్దరు ముగ్గురు ఉద్యోగులకు ఎంఎల్‌ఎలు లేఖలు ఇచ్చేశారు. దీంతో బదిలీల ప్రక్రియ గందరగోళంగా మారినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ఆఖరిరోజు తొమ్మిదోతేదీన బదిలీ చేసిన స్థానంలో అధికారులు చేరాల్సి ఉంది. నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియ అనేది సర్వీస్‌తోపాటు, వికలాంగులు, వితంతువులకు సంబంధించి ప్రిఫరెన్షియల్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ అందుకు విరుద్ధంగా సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంఎల్‌ఎల సిఫార్సుల లేఖల ఆధారంగానే బదిలీల ప్రక్రియ జరిగింది. తమకు నచ్చిన అధికారులను తెచ్చుకుని ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా వ్యవహరించారంటూ వైసిపి ప్రభుత్వంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వంలోనూ అదే పరిస్థితి కొనసాగే అవకాశాలున్నాయి. పంచాయతీ శాఖలో ఉమ్మడి పశ్చిమగోదావరికి సంబంధించి 320 మంది అధికారులకు వరకూ బదిలీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో 245 మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నట్లు సమాచారం. జెడ్‌పిలోనూ భారీస్థాయిలో బదిలీలు జరుగుతున్నట్లుగా సోమవారం రాత్రైనా జాబితాలు విడుదల చేయలేదు. ఇతర శాఖల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బదిలీలపై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వల్లే బదిలీల ప్రక్రియ సక్రమంగా జరగలేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

విద్యలో ఏలూరు జిల్లాను ఆదర్శంగా నిలపాలి

కొత్త విద్యా సంవత్సరంలో కచ్చితంగా ఒక మార్పు తీసుకురావాలి

'షైనింగ్ స్టార్స్'లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

విద్యార్థికి పురస్కారం అందిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - ఏలూరు

విద్యాశాఖ సంబద్ధంగా విద్యారంగంలో వినూత్న మార్పులతో ఏలూరు జిల్లాను ఆదర్శవంతంగా నిలపాలని, అందుకు అనుగుణంగా సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం వట్లూరులోని సర్ సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన షైనింగ్ స్టార్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 163 మంది పదో తరగతి విద్యార్థులకు రూ.32.60 లక్షలు, 34 మంది ఇంటర్ విద్యార్థులకు రూ.6.80 లక్షలు విలువైన చెక్కులను, సర్టిఫికెట్లను అందించి సత్కరించారు. దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఆర్‌టిసి విజయవాడ రీజియన్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, మాజీ ఎంఎల్‌సి ఘంటా మురళీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరంలో కచ్చితంగా జిల్లాలో విద్యారంగంలో మంచి మార్పు తీసుకురావాలన్నారు. జిల్లాలో 2.78 లక్షల విద్యార్థులు ఉండగా 1.30 లక్షల మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు. విద్యారంగానికి జిల్లా పరిషత్ నుండి ఎక్కువ నిధులు కేటాయించాలని సూచించారు. జిల్లాలో పది వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారని, వీరంతా ప్రణాళికాబద్ధంగా మరింత మెరుగైన విద్యను విద్యార్థులకు అందించడం ద్వారా జిల్లాను ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ నెల 12వ తేదీ నుండి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించేందుకు విద్యార్థులకు సన్న బియ్యం ప్రవేశపెడుతున్నామన్నారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం, ఒక మంచి ఆయుధమని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ పేరున విద్యార్థులకు పుస్తకాలు తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. సభకు అధ్యక్షత వహించిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఒక పాఠశాలను దత్తత తీసుకుని మూడు బస్సులతో రవాణా సౌకర్యంతోపాటు, అన్ని సౌకర్యాలు సమకూర్చి ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు. దీనికి విద్యాశాఖ మంత్రి లోకేష్ ద్వారా అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం వినూత్నమైందన్నారు. ఈ సందర్భంగా వీరమ్మకుంటకు చెందిన కె.సిహారిక, ఆగిరిపల్లి మండలం సూరవరానికి చెందిన జనార్ధనరావు, రోహిత్, పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులు తమ భావాలు వ్యక్తపరుస్తూ రాసిన అభిప్రాయాల బోర్డును మంత్రి తిలకించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.అచ్యుతఅంబరీష్, డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మ, ఇంటర్ విద్యాశాఖాధికారి టి.శేఖర్‌బాబు, ఎస్ఎస్ఎ ఎపిసి పంకజ్ కుమార్, విద్యాశాఖ ఎడి ఎం.వెంకటప్పయ్య, డిఎస్‌పి బి.శ్రావణ్‌కుమార్, దెందులూరు ఎఎంసి ఛైర్మన్ గారపాటి రామసీత పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులకు ఇళ్లకే రేషన్

రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

నగరంలో 74వ నెంబర్ రేషన్ దుకాణంలో తనిఖీలు

రేషన్ దుకాణంలో తనిఖీ నిర్వహిస్తున్న మంత్రి మనోహర్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు డోర్ డెలివరీ చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏలూరులోని 74వ రేషన్‌షాపును మంత్రి సోమవారం తనిఖీ చేశారు. అనంతరం ఆర్‌ఆర్‌పేటలోని సుబ్బమ్మదేవి పాఠశాలకు వెళ్లి బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. రేషన్ షాపులపై పర్యవేక్షణ చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ దుకాణం అపరిశుభ్రంగా ఉండడంతో డీలర్‌ను నిలదీశారు. రేషన్ షాపులు పర్యవేక్షించడం లేదని డిటికి మెమో ఇవ్వాలని ఆదేశించారు. రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇప్పటివరకు కోటీ 14 లక్షల కుటుంబాలకు రేషన్ సరుకులు పంపిణీ చేశామన్నారు. 15.77 లక్షల మంది వృద్ధులు, వికలాంగులకు రేషన్ సరుకులు డోర్ డెలివరీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఆర్‌టిసి విజయవాడ రీజినల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్‌డిఒ అచ్యుత్‌అంబరీష్, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పామాయిల్ రైతుల ధర్నా

ధర్నాలో నినదిస్తున్న పామాయిల్ రైతులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుండి 16.5 శాతానికి తగ్గించడం వల్ల ఆయిల్‌పామ్ గెలల ధర పడిపోయి నష్టపోతున్నామని ఎపి రైతుసంఘం, ఎపి ఆయిల్‌పామ్ రైతుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద ఆయిల్‌పామ్ రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత 31న పిడుగు లాంటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల ఆయిల్‌పామ్ రైతులు కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గించడంతో గడిచిన నెలలో రూ.18,600కు ధర పడిపోయిందన్నారు. ఇది మరో రూ.2 వేలు తగ్గి సుమారు రూ.16 వేలకు ధర పడిపోనుందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు ఖర్చులు కంటే తక్కువ ధర రావడంతో గతంలో అనేక సందర్భాల్లో రైతులు తోటలు తొలగించారన్నారు. పామాయిల్ దిగుమతులపై 50 శాతం వరకు సుంకం పెంచి ఆయిల్ పామ్ గెలల ధర పడిపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎపి కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య, ఆయిల్‌పామ్ రైతుల సంఘం నాయకులు గంటా పాపారావు, దాసరి జానకిరామరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకైక ఆయిల్ ఫెడ్ కర్మాగారం పెదవేగిలోనే ఉందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కొత్త ఫ్యాక్టరీలు నిర్మాణం చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఆయిల్ ఫెడ్ కర్మాగారం అభివృద్ధి జరగలేదన్నారు. ఫలితంగా ఆయిల్ రికవరీ శాతం (ఒఇఆర్) తక్కువగా చూపడంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. కొత్త ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పచ్చి గెలల పేరుతో పక్కానికి వచ్చిన గెలలను గ్రేడింగ్ పేరుతో ఏరి వేయడం తక్షణం ఆపాలన్నారు. అనంతరం డిఆర్ఒ విశ్వేశ్వరరావుకు ఆయిల్‌పామ్ రైతులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్నంగి సుబ్బారెడ్డి, కోనేరు సతీష్‌బాబు, ఎ.శ్రీనివాసరావు, గుడిబండి వీరారెడ్డి, మోరంపూడి సుబ్రహ్మణ్యం, వివిధ మండలాల నుండి వచ్చిన ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

బదిలీ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల దీక్షలు

మాట్లాడుతున్న ఎల్.సాయిశ్రీనివాస్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఎపి ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు తాజా బదిలీల్లో నెలకొన్న సమస్యలను, ముఖ్యంగా సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏలూరు డిఇఒ ఆఫీస్ వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ అధ్యక్షత వహించగా ఫ్యాప్టో రాష్ట్ర ఛైర్మన్ లంకలపల్లి సాయి శ్రీనివాస్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దిగొచ్చి మాన్యువల్ పద్ధతిలోనే ఎస్‌జిటిలకు కౌన్సెలింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్, అధ్యక్షులు ముస్తఫా ఆలీ, ఎపిటిఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు జి.మోహన్, ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నారాయణ, వైఎస్‌ఆర్‌టిఎ జిల్లా అధ్యక్షులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఎపిటిఎఫ్ 1938 రాష్ట్ర కన్వీనర్ జి.కృష్ణ దీక్ష చేస్తున్న వారికి మజ్జిగ అందించి దీక్ష విరమింపజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్య పరిష్కరించకపోతే విద్యాశాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు.

విశాఖ ఉక్కులో అక్రమ తొలగింపులు ఆపాలి

కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యాన నిరసన

ధర్నాలో నినదిస్తున్న నేతలు, కార్మికులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల అక్రమ తొలగింపులను తక్షణమే నిలిపివేయాలని, స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలని కోరుతూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిరసన చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శులు డిఎన్‌విడి.ప్రసాద్, కె.బుచ్చిబాబు, ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను తొలగించి, ఉత్పత్తి తగ్గించి స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే ముడి ఇనుప ఖనిజం టన్ను రూ.వెయ్యికే వస్తుందని, కానీ ప్రస్తుతం టన్ను ముడి ఇనుప ఖనిజాన్ని రూ.ఆరు నుంచి రూ.8 వేలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని, ఫలితంగా నష్టాల్లోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడానికి, సొంత గనులు సమకూర్చడానికిగాని మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు బిజెపిపై ఒత్తిడి తెచ్చి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు బండి వెంకటేశ్వరరావు, కె.కృష్ణమాచార్యులు, సిఐటియు నాయకులు సిహెచ్.సుందరయ్య, వైఎస్.కనకారావు, కె.విజయలక్ష్మి, జె.గోపి, ఐఎఫ్‌టియు నాయకులు గడసాల రాంబాబు, పల్లి గంగరాజు తదితరులు నాయకత్వం వహించారు.

అర్హులకు ఇళ్ల స్థలాలివ్వాలని వ్యకాస ధర్నా

ధర్నాలో నినదిస్తున్న పేదలు, నేతలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పంగిడిగూడెంలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని, రూ.ఆరు లక్షలు గృహ రుణం ఇవ్వాలని ఎంపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యాన సోమవారం పంగిడిగూడెం సచివాలయం వద్ద ఇళ్ల స్థలాలకు అర్హులైన 60 మంది పేదలతో ధర్నా నిర్వహించారు. ధర్నాకు సంఘం మండల కార్యదర్శి అందుగుల ప్రభాకరరావు అధ్యక్షత వహించగా జీవరత్నం మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు జీవిస్తూ ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఎన్నికల ముందు అర్హులైన ప్రతిఒక్కరికీ మూడు సెంట్లు ఇంటి స్థలం పట్టా ఇస్తానని వాగ్దానం చేసిన కూటమి అధికారంలోకొచ్చి ఏడాదైనా ఇచ్చిన హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామంలో ప్రభుత్వ ల్యాండ్ సీలింగ్ భూమి ఉందని, ఆ భూముల్లోనైనా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా గ్రామంలో పేదలు పెట్టుకున్న ఇళ్ల స్థలాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి తక్షణమే స్థలాలు ఇవ్వాలని, లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సచివాలయ సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కె.సుబ్బారావు, ఎం.బాలరాజు, ఎం.అశోక్, సింహాద్రి నాగమణి, జి.పేరంటాలు, ఎం.కుమారి, రామకృష్ణ, నెట్ట మహాలక్ష్మి, దాసరి మధు, కొట్టు జయరాజు, ఎం.సుశీల, దున్న పాపమ్మ, ఎస్‌కె.బాబు, ఎం.మౌనిక, డి.మరియమ్మ, ఇళ్ల స్థలాలు లేని పేదలు పాల్గొన్నారు.

అంతా కంప్యూటర్ విద్య నేర్చుకోవాలి

సెట్‌వెల్ సిఇఒ కెఎస్.ప్రభాకర్‌రావు

ఎవిఆర్ విజ్ఞాన కేంద్రంలో 34వ బ్యాచ్‌కు కంప్యూటర్ శిక్షణ ముగింపు

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - ఏలూరు

వేసవి సెలవుల్లో విద్యార్థులు, పెద్దలు పెద్దసంఖ్యలో కంప్యూటర్ కోర్సులను నేర్చుకోవడం అభినందనీయమని సెట్‌వెల్ సిఇఒ కెఎస్.ప్రభాకర్‌రావు అన్నారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ కేంద్రం 34వ బ్యాచ్‌కు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం సెట్‌వెల్ ఆఫీసులో సోమవారం జరిగింది. కార్యక్రమానికి కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఎంఎస్.లక్ష్మి స్వాగతం పలికారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అధ్యక్షత వహించారు. అతిథులుగా సెట్‌వెల్ సిఇఒ కెఎస్.ప్రభాకర్‌రావు, ఇరిగేషన్ డిఇ దేవరకొండ వెంకటేశ్వర్లు, విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు మేతర రాజబాబు, పి.సూర్యప్రకాష్, ఎస్.రవి, ఎం.మిల్టన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి పనికీ కంప్యూటర్ విజ్ఞానం అవసరమన్నారు. ఉపాధికి తోడ్పడేలా ఎంఎస్ ఆఫీసు, డిటిపి, ఫొటోషాప్, ట్యాలీ వంటి కోర్సులను ఎవిఆర్ విజ్ఞాన కేంద్రంలో నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులుగా కష్టపడి విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సమాజంలో మంచి గౌరవాన్ని పొందవచ్చన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఫీజులు కట్టి విద్యాసంస్థల్లో చేర్పించడం మాత్రమే చాలదని, వారు చదువుకుంటున్న తీరును కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. యువతీ యువకుల అభివృద్ధికి ఎవరు ప్రయత్నం చేసినా సెట్‌వెల్ తరపున ప్రోత్సాహం అందిస్తామన్నారు. డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో విద్యాభ్యాసం సాగించాలన్నారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ రాబోయే కాలంలో కొత్త కోర్సులను ప్రారంభించబోతున్నామని, దీన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రం ప్రిన్సిపల్ ఎంఎస్ఎన్.లక్ష్మి మాట్లాడుతూ పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంజినీరింగ్ చదవాలనుకుంటే ఇంటర్ ద్వారానే అనుకోకుండా పాలిటెక్నిక్ ద్వారా కూడా తక్కువ పోటీతో ఇంజినీరింగ్ విద్య అభ్యసించవచ్చునన్నారు. సెట్‌వెల్ ఆఫీస్ సూపరింటెండెంట్ కెనడీ మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు వేలాది రూపాయలు వసూలు చేసి కోర్సులు నేర్పుతున్న తరుణంలో స్వచ్ఛందంగా తక్కువ ఫీజుతో ఉత్తమ శిక్షణ అందిస్తున్న ఎవిఆర్ విజ్ఞాన కేంద్రాన్ని అభినందించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు సెట్‌వెల్ సిఇఒ ప్రభాకర్ అందజేశారు. అనంతరం కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న 34వ బ్యాచ్‌లోని 130 మందికి ప్రభాకర్, డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, గుడిపాటి నరసింహారావు చేతుల మీదుగా కోర్సు సర్టిఫికెట్లను అందజేశారు.

న్యాయం చేయండి

నా భర్త మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి : గిరిజన మహిళ ఆవేదన



వినతి అందిస్తున్న బాధిత మహిళ, నేతలు

బుట్టాయగూడెం :గిరిజనుడు వెంకటరెడ్డి మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, నిందితులను కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని మృతుడి భార్యకు న్యాయం చేయాలని దళిత, ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు తహశీల్దార్ చలవతిరావుకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మృతుని భార్య మాట్లాడుతూ అమ్మాజీ మాట్లాడారు. గత మొదటి ఫిబ్రవరి అర్ధరాత్రి వేదిన మొగుర్రి సోంబాబు తన భర్త వెంకటరెడ్డిని కారుతో ఢీకొట్టి హత్య చేశాడని చెప్పింది. ఈ హత్యను యాక్సిడెంట్‌గా చిత్రీకరించారన్నారు. తన భర్త మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. తన భర్త చనిపోయాక ఇద్దరు పిల్లల పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, ఎన్నో రోజులు పస్తులు ఉన్నామని వాపోయింది. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబరావు, మైనార్టీ సెల్ నాయకులు ఏసుపాదం, దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని తప్పు దారి పట్టించి తప్పించుకు తిరుగుతున్న సోంబాబుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

కార్మిక చట్టాలు పునరుద్ధరించాలి

ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద నిరసన

నిరసన తెలుపుతున్న ఎపిడబ్ల్యూజెఎఫ్

ఏలూరు :కేంద్రం రద్దు చేసిన రెండు కార్మిక చట్టాలు పునరుద్ధరించి కలం కార్మికులైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెవిఎస్.శంకరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా అధ్యక్షులు ఎస్.డి.జబీర్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలో సంఘాలకు అతీతంగా ప్రతినిధులు, రైతు సంఘ ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు. పని చేసే జర్నలిస్టులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డు అక్రిడేషన్ ఇవ్వాలని, మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11న మండల కేంద్రాల్లో తలపెట్టిన ధర్నాలో పాత్రికేయ సోదరులందరూ పాల్గొనాలన్నారు. జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి హరిష్ జర్నలిస్టుల ఐక్యత గురించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టులు కె.బాలశౌరి, ఎం.గంగరాజు, జయరాం, దాసు, మిల్టన్, దొరబాబు, సన్నీ బాబ్జి, అర్జున్, నవీన్, ప్రతాప్, సత్యనారాయణ, శ్రీనివాస్, సజ్జ, రమేష్, షాజహాన్, శరత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన పలు పాఠశాలలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు దక్కాయని ఎంఇఒ కె.శ్రీనివాస్ తెలిపారు. వారిలో జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దెందుకూరి పవన్‌కుమార్, దూదేకుల సమీర, దర్భగూడెం సెయింట్ పీటర్ అండ్ పాల్ పాఠశాలకు చెందిన చిట్ల భువన విద్యాశ్రీ, కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పావులూరి హేమసాయిలక్ష్మి, మడకంవారిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన మోడియం కార్తీకలు షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.

నూజివీడు టౌన్ :ఇంటర్ ఫలితాల్లో వెయ్యికి 991 మార్కులు సాధించిన శ్రీ శారద జూనియర్ కళాశాల విద్యార్థిని కుప్పాల దేవీప్రసాద్ సాయి ప్రతిభా అవార్డు అందుకుంది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ కె.శంకరరావు తెలిపారు.

శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు షేక్ అబ్దుల్ సలాం, పి.వెంకన్నబాబు షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్నారని విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు తెలిపారు.

11న చలో మంగళగిరి

ఏలూరు అర్బన్ : కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 11వ తేదీన చలో మంగళగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ కోరారు. సోమవారం ఏలూరు అన్నే భవనంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 11వ తేదీ ఉదయం పది గంటలకు మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రి నుంచి ర్యాలీ ఉంటుందని, చలో మంగళగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో ప్రజలు అర్జీల ద్వారా అందించిన సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించనున్నట్లు పరిపాలన అధికారి ఉదయ్‌భాస్కర్ తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజివీడు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో పరిపాలనాధికారికి అందించారు. మొత్తం 14 రకాలైన సమస్యలను అర్జీల రూపంలో అందించినట్లు పరిపాలనాధికారి తెలిపారు.

శ్రీలక్ష్మీవెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభం

చింతలపూడి :మండలంలోని ఎర్రగుంటపల్లిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్‌ను ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి జరగాలని కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ముసునూరు :ఉపాధి హామీ కూలీలకు వేతనాలు విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాజు డిమాండ్ చేశారు. ముసునూరులోని సిపిఎం కార్యాలయం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనులు సక్రమంగా కల్పించకపోవడంతో పాటు, ఏడు వారాల నుంచి వేతనాలు విడుదల చేయలేదన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దన్నారు. ఆయనతో పాటు సిపిఎం మండల కార్యదర్శి కొడవటి శ్రీనివాస్, నాయకులు కంచర్ల శ్రీనివాస్ ఉన్నారు.

మౌనిక కుటుంబానికి ఆర్థిక సాయం

ముదినేపల్లి :మండలంలోని పేదరులో కేన్సర్ వ్యాధితో ఇటీవల మరణించిన బాలిక గొరిపర్తి మౌనిక కుటుంబానికి ముదినేపల్లి మేము సైతం టీమ్ సభ్యులు బాసటగా నిలిచారు. మౌనిక కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో దాకరం గ్రామ సర్పంచ్ రాఘవేంద్రరావు, మేము సైతం టీమ్ సభ్యులు భూపతి రవీంద్ర, మొవ్వ వసీంద్ర, ఎం.సందీప్‌కుమార్, హైకోర్టు అడ్వకేట్ జి.ఉజ్వలేష్ పాల్గొన్నారు.

'మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు తగవు'

ఏలూరు సిటీ :సాక్షి జర్నలిస్ట్ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులు అమరావతి మహిళలను కించపరిచే విధంగా అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదని ఏలూరులోని సాక్షి కార్యాలయం ఎదుట ఎంఎల్ఎ బడేటి చంటి, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, జిల్లా టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి ఉప్పులూరి సునీత, కమిషనర్ నాయకులు, యిర్రిన శ్యామల పాల్గొన్నారు.

ఉద్యాన శాఖ నుంచి సర్టిఫికెట్లు పొందాలి

నూజివీడు టౌన్ : ముక్కొల్లపాడులో సోమవారం కోకో రైతులతో సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ గ్రామంలో ఉద్యాన శాఖ నుంచి సర్టిఫికెట్లు పొందాలని రైతులకు సూచించారు. మంగళవారం మోండలెజ్ కంపెనీ వారు వచ్చి రైతుల వద్ద గింజలు కొనుగోలు చేస్తారన్నారు. రైతులు మాట్లాడుతూ నూజివీడు ప్రాంతంలో కోకో గింజలు నెలకు రెండు సార్లు కొనుగోలు చేసే విధానం ఉండాలని కోరగా సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

సాగుకు రైతాంగం సమాయత్తం కావాలి

నూజివీడు టౌన్ :రానున్న తొలకరి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతాంగం సాగుకు సమాయత్తం కావాలని వ్యవసాయ శాఖ నూజివీడు డివిజన్ ఇన్‌ఛార్జి సహాయ సంచాలకులు చాముండేశ్వరి తెలిపారు. నూజివీడులో చాముండేశ్వరి సోమవారం రైతులతో మాట్లాడుతూ ఇప్పటికే రైతాంగానికి పచ్చిరొట్ట విత్తనాలు అందించినట్లు చెప్పారు.

నేరాలు - ఘోరాలు

కారు ఢీకొని యువకుడు మృతి

కొయ్యలగూడెం :కారు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన జంగారెడ్డిగూడెం జాతీయ ప్రధాన రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యర్రంపేట గ్రామానికి చెందిన రాపాక కళ్యాణ్(26) బైక్‌పై వ్యక్తిగత పనుల నిమిత్తం జంగారెడ్డిగూడెం వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొని కళ్యాణ్ తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు అతడిని అంబులెన్స్‌లో జంగారెడ్డిగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తల్లి రాపాక మరియమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఉంగుటూరు :జాతీయ రహదారి ఉంగుటూరు మండలం కైకరం వద్ద సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయాలపాలయ్యారు. మండలంలోని గుండుగొలనుకు చెందిన సురేష్, ప్రేమచంద్ బైక్‌పై వెళ్తుండగా కైకరం వద్ద బైక్ లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను హైవే పెట్రోలింగ్ పోలీసుల సహకారంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మహిళ అనుమానాస్పద మృతి

టి.నరసాపురం :మహిళ అనుమానాస్పద మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.జయబాబు సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వినుగుర్రాయిగూడెంలో కలపాల భూలక్ష్మి(45) అనే మహిళ కొంతకాలంగా గ్రామంలోని ఒక ప్రార్థనాలయం వద్ద నివసిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం చర్చి వద్ద అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉంది. ఆమె బంధువులు పోలీసులకు అందించిన సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

గ్లోబల్ ఎడ్యుకేషన్ ఇండియన్ స్కూల్స్ సొంతం

సెక్రటరీ, కరస్పాండెంట్ జిఎన్‌వి.సోమరాజు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ప్రస్తుత కాలంలో పిల్లల భవిష్యత్తు కోసం సరైన విద్యా సంస్థను ఎంచుకోవడం తల్లిదండ్రులకు పెద్ద సవాలుగా మారిందని, అటువంటి సమయంలో జంగారెడ్డిగూడెంలో 2013లో స్థాపించిన ఇండియన్ స్కూల్స్ విద్యారంగంలో తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ విద్యార్థులకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తుందని సెక్రటరీ, కరస్పాండెంట్ జిఎన్‌వి.సోమ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. తమ పాఠశాలలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల కలలను నెరవేరుస్తూ ఇండియన్ స్కూల్ ముందుకు సాగుతోందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఇండియన్ స్కూల్స్‌లో విద్యార్థులకు అత్యాధునిక డిజిటల్ తరగతుల ద్వారా బోధన జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తి, స్వయం అభివృద్ధి, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థాపించిన ఏడాది నుంచి ప్రపంచ స్థాయి విద్య అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్య భద్రతకు పూర్తి ప్రాధాన్యతనిస్తూ, స్వచ్ఛ కలిగిన పర్యావరణాన్ని కల్పిస్తూ, ఆర్‌ఒ వాటర్ ప్లాంట్, చాలా విశాలమైన పాఠశాల గదులు, సరికొత్త టెక్నాలజీ ఉన్న కంప్యూటర్ ల్యాబ్ వసతి, విద్యతో పాటు నైతిక విలువలు నేర్పడం కూడా తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. ఆటలు, కళలు, శాస్త్రవిజ్ఞానం, భాషాభివృద్ధి వంటి రంగాల్లోనూ విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 70 మంది విద్యార్థులతో ప్రారంభమై, ఇప్పటికే 550 మందికి పైగా విద్యార్థులతో విద్యాసంస్థ విజయవంతంగా నడుస్తుందన్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వీకర్స్ కాలనీ, తాడేపల్లిగూడెం గ్రామానికి చెందిన కోయ శేషగిరి, తండ్రి: వెంకట సత్యనారాయణ అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. ఇంటి దగ్గర నుండి జిరాక్స్ సెంటరుకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో నా యొక్క H2474104 నెంబర్ గల పాస్‌పోర్ట్ పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

కోయ శేషగిరి
డోర్ నెం: 4-86-6(2),
అమ్మనారా వీధి,
కొమ్మారెడ్డినగర్
తాడేపల్లిగూడెం - 534101
సెల్ నెం: 91770 89132

పేరు మార్పు ప్రకటన

నేను షేక్ ఫరూఖ్ (పాతపేరు), షేక్ సులేమాన్ కుమార్తె, డోర్ నెం. 7-76, కోస్టల్ హైవే సిటీ, గూడివాడ రోడ్, పేద్యేరు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 521325 నివాసి, నా పేరును అలియా మహీరా (కొత్తపేరు) గా మార్చుకున్నాను. ఇకపై నా పేరు అలియా మహీరా D/o షేక్ సులేమాన్ (కొత్త పేరు) గా పేర్కొనబడుతుంది.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం, పెనుమంట్ర గ్రామం, రాజులవీధి, గరువుకు చెందిన చంపాటి దుర్గా వర ప్రసాద్ తండ్రి : శ్రీనివాస రాజు అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. అద్దె ఇంటి నుండి సొంత ఇంటికి మారిపోవుచుండగా మార్గమధ్యంలో నా యొక్క పాస్‌పోర్ట్ నెంబర్ : S1584252 గల పాస్‌పోర్ట్ పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియచేయగలరు.

చంపాటి దుర్గా వర ప్రసాద్
తండ్రి: శ్రీనివాసరాజు
రాజుల వీధి, గరువు,
పెనుమంట్ర, పెనుమంట్ర మండలం
ప.గో॥జిల్లా, పిన్ - 534124
సెల్ నెం: 98493 63451

నిరాశ్రయుల వసతి గృహం సందర్శన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ స్థానిక పత్తేబాదలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో ఉంటున్న మహిళలకు, వృద్ధులకు నిర్వాహకులు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలన్నారు. అవసరమైన వృద్ధుల కోసం పారా లీగల్ వాలంటీర్ ద్వారా సహాయాన్ని అందిస్తామన్నారు. పరిసరాల పరిశుభ్రత, మరుగు కాల్వల శుభ్రత విషయంలో సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది జివి.భాస్కర్ పాల్గొన్నారు.

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ మండలం, నడిపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ కేశవస్వామి వారి దేవస్థానము యొక్క హక్కుభుక్తములలో ఉండియున్న దిగువ (గ్రామం లాంఛనం దిగువ సూచించిన భూమిని) GOMs.379 రెవెన్యూ (ఎండోమెంట్స్) డిపార్టుమెంటు తేది.11.03.2003 ఫరియు రెవెన్యూ GOMs.866 (ఎండోమెంట్స్) డిపార్టుమెంటు తేది 08.08.2003 అనుసరించి ది.01.07.2025 నుండి ది.30.06.2028 వరకు 3 సంవత్సరాల కాలము వ్యవసాయ కౌలుకొను హక్కును ఇయ్యుటకు ది.21.06.2025 శనివారం ఉదయం గం॥11.00ల కు సదరు దేవాలయ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. ...

క్ర. సం.	భూమియున్న గ్రామం	ఆర్.యస్. నెం.	విస్తీర్ణం ఎ.సెం.	ధరావత్తు సొమ్ము రూ.
1.	నడిపూడి (వస్త్రంగోకుతురువు)	1/1 బి 6/1	2.67	3,000/-

పాటదారులు: దేవాదాయ శాఖ చట్టము 30/1987 ప్రకారం వేలం పాటలో పాల్గొనవలెను.

గ్రామం : నడిపూడి
తేది : 06.06.2025

ఇంతుకుల్ల రామగోపాల భాస్కరాచార్యులు
అర్చక (కం) సింగిల్ ట్రస్టీ

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

టి.నరసాపురం :మండలంలోని తెడ్లం ఆర్‌సిఎం చర్చిలో సోమవారం నిర్వహించిన బాలల జూబిలీ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాలుగు నుంచి పదో తరగతి విద్యార్థులకు ఏలూరు విచారణ గురువు ఫాదర్ బాలా చేతులమీదుగా 350 మందికి పెన్నులు, నోటు పుస్తకాలు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జ్ఞాన ప్రకాశ్, ఫాదర్ బి.ప్రసాద్, తెడ్లం విచారణ గురువు ఫాదర్ విజయ్ అజాలోలు పాల్గొన్నారు.

'జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్'

పక్కాగా అమలవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో గిరిజనులకు ధార్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్-2025 పథకం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పథకం అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేసే ఈ కార్యక్రమంపై గిరిజనులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పిఎం కిసాన్, జన్‌ధన్ అకౌంట్లను సంబంధిత తహశీల్దార్లు, ఎంపిడిఒలు అందించేలా చూడాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 86 కొండారెడ్డి గ్రామాల్లో,46 గిరిజన గ్రామాల్లో జూన్ 15 నుంచి 30వరకు గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకుని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పిఒ రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank — Smart way to bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

డోర్ నెం. 22-15-21, M.R.O. ఆఫీస్ ఎదురుగా, భీమవరం-1 ఫోన్: 233652

బంగారు ఆభరణములు బహిరంగ వేలము ప్రకటన

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు తాకట్టు పెట్టిన ఆభరణములు తిరిగి విడిపించుకోనందున వారి బంగారు ఆభరణాలు వేలం వేయబడును.

వేలం జరుగు తేది : 18-06-2025, సాయంత్రం 4:00 గం.కు

క్ర. సం.	అకౌంట్ నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం బరువు (గ్రాములు)
1.	1431948000003400	A. రమేష్, C/o. ఖాదర్ ఎక్స్‌పోర్ట్ ప్రై. లిమిటెడ్, పాలకోడేరు మండలం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534 201	7.30

ముఖ్య నియమ నిబంధనలు: 1. పైన తెలిపిన ఋణగ్రహీతలు గడువులోగా వారి చెల్లింపులు చేసినచో వేలం నిలుపుదల చేయబడును. ... 3. వేలంలో పాల్గొనదలచువారు రూ. 10,000/- ధరావత్తు ది. 18-06-2025 మధ్యాహ్నం గం.2:00 గంటల లోగా బ్యాంకు నందు జమచేసి ...

భీమవరం తేది : 9-06-2025 సం/- బ్రాంచ్ మేనేజర్

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 85/2021

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
K.V.S.L.Narasamamba and Others
...*Respondents/ Opponents*

Opp-1. Kompella Venkata Satya Lakshmi Narasamamba, W/o. K.V.S.Ravi Kumar, Hindu, Female, a/a 42 years, R/o. D.No. 6-2-142, Opp: Surya College, Jangareddygudem, W.G.Dist.,
Opp-4. Tuttagunta Sri Brahmananda Balaji, S/o. Satyanarayana Murthy, Hindu, Male, a/a 41 years, R/o. D.No. 16-307, Vinayaka Temple Street, Rajula Colony, Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్ OP1 & OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 84/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
Siramsetti Satish and Others
...*Respondents/ Opponents*

Opp-4. Neatala Gopal Rao, S/o. Venkata Rao, Hindu, Male, a/a. 45 years, H.No. 2-54, Netala vari Street, Darsiparru (R), W.G.Dist., O/o. Village Revenue Officer (VRO), Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్ OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 156/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
K.Naga Raju and Others
...*Respondents/ Opponents*

Opp-4. Katta Jai Sai Akhil, S/o. Srinivasu, Hindu, Male, a/a. 27 years, D.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్ OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 39/2021

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
D.Gowthami and Others
...*Respondents/ Opponents*

Opp-1. Dangeti Gowthami, W/o. Satyanarayana, Hindu, Female, a/a. 31 years, R/o. D.No. 6-164, Gopalapuram, W.G.Dist.,
Opp-2. Dangeti Satyanarayana, S/o. Manikyalarao, Hindu, Male, a/a. 40 years, R/o. D.No. 6-164, Gopalapuram, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్ OP1 & OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 157/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
Katta Bhanu Anusha and Others
...*Respondents/ Opponents*

Opp-1. Katta Bhanu Anusha, D/o. Srinivasu, Hindu, Male, a/a. 26 years, D.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist.,
Opp-2. Katta Jai Sai Akhil, S/o. Srinivasu, Hindu, Male, a/a. 27 years, D.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist., O/o. State Bank of India, HRMS Department

పై నంబరు దావాలో అపోనెంట్ OP1 & OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 158/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
V.Kamala Kumari and Others
...*Respondents/ Opponents*

Opp-1. V.Kamala Kumari, W/o. Venkata Ramana, Hindu, Male, a/a. 67 years, Kanaka Durga Poultry, Y-Junction, Narasannapalem, Jangareddygudem, W.G.Dist.,
Opp-2. Ch.R.K.Prasad, S/o. Subbanna, Hindu, Female, a/a. 68 years, Near Govt. Hospital, Dora Mamidi, Buttaigudem Mandalam, W.G.Dist.,
Opp-3. B.Venkateswarlu, S/o. Chalamayya, Hindu, Male, a/a. 53 years, Near Busstand, Buttaigudem, W.G.Dist., O/o. School Asst., MPUP School, Muppinavari Gudem, Buttaigudem (M), W.G.Dist.,
Opp-4. K.Venkateswara Rao, S/o. Satyam, Hindu, Male, a/a. 55 years, H.No. 26-188, Kamala Kumari Street, Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్ OP1 to OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 64/2020

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
B.Anuradha and Others
...*Respondents/ Opponents*

Opp-3. B.Sindhush, S/o. Naveen, Hindu, Male, a/a. 28 years, D.No. 1-115, Ramalayam Street, Mysanna Gudem, Jangareddygudem Mandal, Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్ OP3 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 55/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...*Petitioner/ D.Hr*
AND
Immidisetty Adithya and Others
...*Respondents/ Opponents*

Opp-1. Immidisetty Adhithya, S/o. Apparao, Hindu, Male, a/a. 24 years, D.No. 29-29-10, Lakshmi Varapupeta, Near Old Anjaneya Temple, Rajahmundry, E.G.Dist.,
Opp-2. Kunja Somaraju, S/o. Ramudu, Hindu, Male, a/a. 40 years, D.No. 0-0, Buttaigudem, Kovvada, Rajanagaram, W.G.Dist., O/o. Tribal Welfare Department (PET), EMY ID 0153444
Opp-3. Kaki Posiyya, S/o. Arjunudu, Hindu, Male, a/a. 51 years, D.No. 3-27, Tallavaram, Kondrukota, W.G.Dist., O/o. LFL HM MPP School, Errababu, Kukuturu Mandal.
Opp-4. Chittipothula Sai Ram, S/o. Nageswara Rao, Hindu, Male, a/a. 45 years, D.No. 2-37, SC Peta, Buttayi gudem Mandal, Behind GCC, Doramamidi, W.G.Dist., O/o. EMP (S.H.T)

పై నంబరు దావాలో అపోనెంట్ OP1 to OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 గం॥కు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-06-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT : ELURU
A.A.C.F. No. 66/2024

Between:-
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer.
Tadepalligudem.
...Disputant
And
Mutyam Sunil Kumar & Others
...Opponents

Notice to Opponent No. 3
Vasabathula Lalitha, D/o. Venkata Charyulu(Late), R/o. D.No. 4-92-22, 2nd ward, Gayatri Nagar, Tadepalligudem, West Godavari District.
(Opponent No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 24-06-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **24-06-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 24-06-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT : ELURU
A.A.C.F. No. 68/2024

Between:-
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer,Eluru.
...Disputant
And
Koram Ramya & Others
...Opponents

Notice to Opponents 1,2 & 5
1. Koram Ramya, W/o. Palle Kiran Kumar, R/o. D. No. 18-185, Opp. RCM School, Kothapeta, Nuzvid, Eluru District.
(Opponent No. 1)
2. Tadanki Mary Prakash, W/o. Koram Sobhanadri Appa Rao, R/o. D. No. 18-185/1, Opp. RCM School, Kotha peta, Nuzvid, Eluru District.
(Opponent No. 2)
3. Koram Sobhanadri Appa Rao, S/o. Ramulu, R/o. D. No. 18-243, Kothapeta, Nuzvid, Eluru District
(Opponent No. 5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-06-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on 24-06-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 24-06-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT : ELURU
A.A.C.F. No. 38/2021

Between:-
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Foreman.
Tadepalligudem.
...Disputant
And
Penumaka Manga Rani & Others
...Opponents

Notice to Opponents 3 to 5
1. Penumaka Ravi Kumar, S/o. Aseervadam, R/o. D. No. 14-41-1/1, Busirivari Street, Opp. Kondayya Cheruvu, Tadepalligudem, West Godavari District.
(Opponent No.3)
2. Medidi Sundara Syamala Rani, W/o. Samuel, R/o. D. No. 4-133, Kothapeta, Prathipadu, Pentapadu Mandal, West Godavari District..
(Opponent No. 4)
3. Penumaka Narasa Raju, S/o. Ananda Rao, R/o. Plot No. 35, L.K. Towers, Roy Nagar, Gannavaram, Krishna District.
(Opponent No. 5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-06-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on 24-06- 2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 24-06-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru